# సింగూర్‌తో అదనపు సాగు నీరు

ఆందోల్‌లో పరిశ్రమల విస్తరణకు ప్రోత్సాహం

మంత్రి దామోదర్ రాజనర్సింహ

2




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం | 22 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08






## కదిలిన అధికారులు

# కూల్చిన అక్రమ కట్టడాలు

అక్షిత వార్తకు స్పందన

దర్జాగా కుంటల కబ్జా అంటూ జనవరి 30న అక్షిత జాతీయ దినపత్రిక లో ప్రత్యేక కథనం

ఎట్టికేలకు స్పందించిన మూడు శాఖల అధికారులు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్

ఫీర్జాదికుంట, బొబ్బఖాన్ చెరువు ఎఫ్ టి ఎల్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలు పోలీస్ భారీ బందోబస్తు నడుమ తొలగింపు



**మేడ్చల్, అక్షిత బ్యూరో :** అక్రమ కట్టడాలపై అధికారులు కదిలారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు. దుండిగల్ గండి మైసమ్మ పరిధిలో అక్రమ నిర్మాణాలపై మూడు శాఖల అధికారులు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ ఎట్టకేలకు కొరడా ఝుళిపించారు. చెరువులు, కుంటల పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరుతో సీసీ కెమెరాల నిఘా నేత్రాల నడుమ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్న ఒక ప్రక్కన చెరువులను చెరపడుతున్న కేటుగాళ్లు యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు ..మిగతా 2లో

# విద్యా వ్యవస్థ ప్రక్షాళన

సమూల మార్పులకు సర్కార్ శ్రీకారం

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** మారుతున్న కాలమాన పరిస్థితులు, పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టు విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ..మిగతా 2లో



# పారదర్శకంగా పది పరీక్షలు

చదువుకుంటేనే భవిత

విద్యాశాఖ అధికారుల సమీక్షలో కలెక్టర్

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** 10వ తరగతి వార్షిక పరీక్షలను సక్రమంగా, పారదర్శకంగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ..మిగతా 2లో

# సుపరిపాలన లక్ష్యమవ్వాలి

సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకుని ప్రజల అంచనాలకు అనుగుణంగా తమ తమ గ్రామాలలో మంచి పరిపాలన అందించాలని ..మిగతా 2లో

## సింగూర్‌తో అదనపు సాగు నీరు

### ఆందోల్‌లో పరిశ్రమల విస్తరణకు ప్రోత్సాహం

### మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం పోసానిపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్డీ డిస్టిలరీని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆందోల్ నియోజకవర్గాన్ని విద్య, వైద్య రంగాల కేంద్రంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. సింగూర్ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం నలభై వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, త్వరలో మరో లక్ష ఎకరాలకు నీరు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. రైతులకు స్థిరమైన నీటి వనరులు కల్పించడం ద్వారా వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆర్ఆర్డీ డిస్టిలరీ యాజమాన్యాన్ని అభినందిస్తూ, స్థానికులకు ఉపాధి కల్పించడం శ్లాఘనీయమన్నారు. భవిష్యత్తులో ఈ పరిశ్రమ మరింత విస్తరించి మరో ఐదు వందల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆర్ఆర్డీ డిస్టిలరీ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా పది పరీక్షలు



**మొదటి పేజీ తరువాయి...**

అధికారులు సమగ్ర అవగాహన ఒరియంటేషన్ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. శనివారం కలెక్టరేట్ సమీక్ష సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్‌మెంటల్ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నా పత్రాల భద్రత, రవాణా,సీలింగ్ --అన్ సీలింగ్ విధానం,పరీక్షా కేంద్రాల్లో పర్యవేక్షణ,ఫ్లయింగ్ స్క్వాడ్ల సమన్వయం వంటి అంశాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలు ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు.జిల్లాలో మొత్తం 12,403 మంది విద్యార్థులు, 69 పరీక్షా కేంద్రాలలో పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, శుచి మందిరాలు, ఫర్నిచర్,ఫస్ట్ ఎయిడ్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించ బడుతున్నాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం స్క్రైబ్ సౌకర్యం, అవసరమైన చోట వీల్ చైర్లు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.పరీక్షలను నిబంధనల ప్రకారం, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్ష విభాగం సీనయ్య,చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, వివిధ మండలాల విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన లక్ష్యమవ్వాలి

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆదేశానుసారం గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల 3వ , 4వ బ్యాచ్ శిక్షణా కార్యక్రమం ముగింపులో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గతేడాది డిసెంబర్ 17 వరకు జిల్లాలో మూడు విడతలలో సర్పంచుల ఎన్నికలను పూర్తి చేశామని తెలిపారు. అదే నెల 24 న స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలోని కోస్గి పట్టణంలో కొత్తగా ఎన్నికైన నారాయణ పేటజిల్లా ( కొడంగల్ నియోజకవర్గంలోని) సర్పంచులను సన్మానించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగానే మన జిల్లా కేంద్రంలోనూ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించుకున్నాం అని ఆమె చెప్పారు. 5 రోజుల పాటు నిర్వహించినా ఈ శిక్షణా కార్యక్రమంలో సీనియర్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు 2018 పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, అధికారాలు గురించి వివరించారని తెలిపారు. ముందు మరిన్ని శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించుకుందాం అని ఆమె తెలిపారు. వేసవి కాలంలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తాగునీరు తదితర అంశాల గురించి సర్పంచుల అవగాహన కలిగి ఉండాలన్నారు. తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ లో



తరలించాలని గ్రామాలు పారిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులకు ఎంతమంది లేబర్ వస్తున్నారో పరిశీలించాలని గ్రామాలలో సిసి రోడ్లు డ్రెయిన్లు 100% నిర్మించేలా , బాల్య వివాహాలు అరికట్టాలి సర్పంచులు చొరవ తీసుకోవాలని అన్నారు.

గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచుల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.

సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దేశ అభిరుద్ది గ్రామం నుంచే ప్రారంభమవుతుంది కాబట్టి గ్రామాలు అభివృధి చెందాలంటే సర్పంచుల పాత్ర ముఖ్యమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సర్పంచులకు తెలిపారు. కుల మత పార్టీ లకు అతి తంగా గ్రామాలను అభివృధి పరుచుకోవాలని సూచించారు. భారత దేశం లో ఇద్దరికీ మాత్రమే పార్టీ లకు సంబంధం లేకుండా ఎన్నుకుంటారని ఒక్కటి రాష్ట్రపతి గారిని ఇంకొకరు సర్పంచని తెలిపారు.

పిల్లలకు చెడు వేసినాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని, అలాగే కేంద్ర రాష్ట్ర ప్రాభుత్వాలు విద్యార్థి విద్యార్థినులకు ప్రత్యేక చట్టాలను తీసుకొచ్చాయని సూచించారు. భేటీ బచ్చవు భేటీ పాడావ్ అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో ఒక మంచి కార్యక్రమం ద్వారా గ్రామానికి పోలీసు వస్తారని, ప్రతి గ్రామం లో ఓ ఫిర్యాదుల బాక్స్ ను ఏర్పాటు చేస్తామని అలాగే ఊర్లలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చినచో పోలీసులకు సమాచారం ఇవ్వాలని,

బాల్య వివాహలను అరికటలని బాల్యవివాహాన్ని సమర్థించారాదు అని సూచించారు. అనంతరం సర్పంచ్ లకు సర్టిఫికెట్ లు అందజేసినారు.ఈ సమావేశంలో డి .పి.ఓ.సుధాకర్ రెడ్డి,సర్పంచ్ లు, సి.ఐ.ఎస్.ఐ.లు ఎంపీడీవో శ్రీధర్ రమేష్ ,సుదర్శన్, ఎంపిఓ ధన్వాడ వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీవో మొగులప్ప, ఎంపీవో పావని ఉదయ్ ప్రసన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ ప్రక్షాళన

**మొదటి పేజీ తరువాయి...**

లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఎల్ఎండీ కాలనీలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో 13.39 కోట్ల రూపాయలతో చేపట్టే ఆధునీకీరణ పనులకు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే విద్యాసంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఆ క్రమంలోనే ఇక్కడి డైట్ కు మహర్దశ పట్టనున్నదన్నారు. విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనతో

పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నదే సర్కార్ ముఖ్యోద్దేశమని ఆయన పేర్కొన్నారు. నాణ్యమైన విద్య లేకపోతే సమాజం నష్టపోతుందన్నారు. అన్నివృత్తుల్లో గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తని, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే అవకాశం గురువులకే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు. పాఠశాల తరగతి గదుల్లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఒక్క ఉపాధ్యాయునికి మాత్రమే ఉంటుందన్నారు. ప్రావీణ్యం గల ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసం మెండుగా ఉంటుందని, అందుకే ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనలో కొత్త



ఒరవడికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ శ్రీరాం మొండయ్య, తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర, మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, టీజీఈడబ్ల్యూఐడీసీ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కృష్ణకుమార్, ఏఈ సయ్యద్ మక్దుమ్, కాంట్రాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, రజాక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లోని ఎవంఆర్ ఉన్నతి ఫంక్షన్ హాల్లో టీజీ ఎన్ పిడిసిఎల్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ కుమార్తె వివాహానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కరీంనగర్ – జగిత్యాల మార్గంలోని వసుధ కన్వెన్షన్ హాల్లో జరిగిన బొల్లం శైలజ – తిరుపతి రెడ్డి కుమార్తె వివాహానికి కూడా ఎమ్మెల్యే హాజరయ్యారు.

## కదిలిన అధికారులు
## కూల్చిన అక్రమ కట్టడాలు



**మొదటి పేజీ తరువాయి...**

చేపడుతున్నారు. స్థానికుల ఫిర్యాదు ఆధారంగా అక్షిత జాతీయ దిన పత్రికలో జనవరి 30వ తేదీన దర్జాగా కుంటలు కబ్జా, అంటూ ప్రత్యేక కథనం ప్రచురించడంతో స్పందించిన రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి కబ్జాకు గురైనట్లు తేల్చారు,ఇరిగేషన్ డీఈ జైపాల్,దుండిగల్ మండల తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి,దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ ఆదేశాలతో ఫీర్జాదికుంట, బాబాకాన్ చెరువులో నిర్మించిన అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్,ఇరిగేషన్ ఏఈ రవి,ఆర్ ఐ రజనీకాంత్ జిపిఓ శంకర్ ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ సునీల్, పోలీస్ భారీ బందోబస్తు నడుమ నడుమ కూల్చివేతల సమయంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకునే అవకాశం ఉందన్న సమాచారంతో దుండిగల్ సిఐ పి.సతీష్ దగ్గరుండి తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఇరిగేషన్ డిఈ జైపాల్ మాట్లాడుతూ కూల్చినచోట మళ్లీ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా సహించేది లేదంటూ చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# సేవాలాల్ ఆశయ సాధనకు కృషి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని అయ్యప్ప కొండ, పద్మావతి కాలనీలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ గిరిజన, బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. సమాజంలో నైతిక విలువలు, సేవాభావం, ఐక్యత, సామరస్యం, ధర్మబద్ధత వంటి సద్గుణాలను పెంపొందించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత సేవాలాల్ మహారాజ్ జీవితం నుండి స్ఫూర్తి పొంది సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ముఖ్యంగా బలహీన వర్గాల అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక సమానత్వం వంటి అంశాలు సేవాలాల్ మహారాజ్ ఆశయాల్లో కీలకమని, ఆ దిశగా ప్రభుత్వం మరియు స్థానిక ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

మహబూబ్ నగర్ కార్పొరేషన్ మేయర్ జి. మమత మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ప్రచారం చేసిన "ఏక్ జాత్ – – ఏక్ వాత్ -- ఏక్ సాత్" సిద్ధాంతాన్ని స్మరించుకున్నారు. ఈ సిద్ధాంతంతోనే బంజారా




సమాజం ఐక్యంగా, ఒకే వేషధారణతో, ఒకే భాషతో ముందుకు సాగుతోందన్నారు. అదే స్ఫూర్తితో తాను మేయర్‌గా అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. సేవాలాల్ ఆలయ అభివృద్ధితో పాటు రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పారిశుధ్య వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పూర్తి మద్దతు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సేవలాల్ జీవిత చరిత్ర పై ఒక కరపత్రాన్ని మేయర్ ఆవిష్కరించారు.

డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో ఇది చారిత్రాత్మక రోజని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపైకి వచ్చి బంజారా ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ జయంతిని జరుపుకోవడం సంతోషకరమన్నారు. బ్రిటిష్ పాలన కాలంలో సేవాలాల్ బంజారాల సమాజ నిర్మాణం కొరకు పోరాటం చేయడంతో పాటు ప్రతి గిరిజన తండాను సందర్శించి బంజారా సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత, సంస్కరణల కోసం కృషి చేశారని తెలిపారు. మద్యపానం, జంతు బలి వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించి గిరిజన జాతుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గిరిజన భాషలో మాట్లాడుతూ సంత్ సేవాలాల్ 1739లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుత్తి మండలంలో జన్మించారని తెలిపారు. చిన్ననాటి నుంచే ఆధ్యాత్మిక చింతన కలిగిన సేవాలాల్ దేవి మేరమ్మ భక్తుడిగా తపస్సు చేసి బంజారా సమాజలో సంస్కరణలు తేవడానికి తన జీవితాన్ని అంకితం చేశారని వివరించారు. మద్యపానం, జంతు బలి వంటి దురాచారాలను వ్యతిరేకించి సమాజంలో చైతన్యం కలిగించారని చెప్పారు. యువత మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పిల్లలను పాఠశాలలకు పంపించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, వారి భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సేవాలాల్ ఆలయం, గిరిజన భవన్ కోసం భూమి కేటాయించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుత ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ నిధులు సమకూర్చుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు.

ముగింపు సందర్భంలో పాఠశాల విద్యార్థినులు బంజారా వేషధారణతో నృత్యం చేస్తూ అందరిని అలరించారు.

గిరిజన సేవాసంఘం వ్యవస్థాపకుడు ఆర్. శేఖర్ నాయక్ మాట్లాడుతూ అయ్యప్పకొండపై సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి రూ. 3 కోట్ల మంజూరుకు అంగీకరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ప్రాంగణానికి రూ. 25 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే గిరిజన భవన్ మరియు ఆలయ ప్రాంతంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడంలో సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట్ ఉపేందర్ రెడ్డి, డీటీడీఓ జనార్ధన్, మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సిరామ్ నాయక్, జిల్లా గిరిజన సంఘం జేఏసీ చైర్మన్ అంతిరామ్ నాయక్, జిల్లా గిరిజన సేవాసంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్లు, బంజారా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చౌటబెట్ల గుడ్ మార్నింగ్ కార్యక్రమం ప్రారంభం

## కౌన్సిలర్ వంగ అనూష రాజశేఖర్ గౌడ్

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చౌటబట్ల గ్రామంలో శనివారం 13వ వార్డు కౌన్సిలర్ వంగ అనూష రాజశేఖర్ గౌడ్ గ్రామాన్ని ఉదయం సందర్శించి గ్రామంలో సమస్యలు తెలుసుకున్నారు. అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తన దృష్టికి వచ్చిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ప్రజలను





కంటిరెప్పలా కాపాడుకుంటానని, యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు సాధ్యమైనంత త్వరగా కృషి చేస్తానన్నారు. యువత మంచి మార్గంలో వెళ్లాలని, సోషల్ మీడియాకు ఆకర్షితులు కాకుండా ఉండాలని సూచించారు. ఇప్పటికే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను అందించామని అర్హత ఉండి ఇల్లు మంజూరు కాని పేదప్రజలు ఆందోళన చెందవద్దని విడుతల వారీగా అందరికి ఇండ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. కౌన్సిలర్ వంగ అనూష రాజశేఖర్ గౌడ్ కు పలువురు నాయకులు, వార్డు ప్రజలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు

## ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా,అనుమానిత వ్యక్తులను,పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు హనుమంత్, అశోక్ లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నారాయణపేట బస్టాండ్,ప్రధాన చౌరస్తాలలో,బ్యాంకు ల వద్ద నారాయణపేట పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు.పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్ ఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామప్రజల ఆరోగ్యమే ముఖ్యం....

## వంగ రాజేశ్వర్ రెడ్డి..



**నంగనూర్, అక్షిత ప్రతినిధి:** నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో శ్రీ మోక్ష ఎండోక్రైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో షుగర్, థైరాయిడ్ మరియు హార్మోన్ల సమస్యలపై ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరై వైద్య సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుని గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి తనకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నీటి సమస్యను కూడా సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని పేర్కొంటూ, గ్రామస్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎవరైనా నిరుపేదలు వైద్య చికిత్సకు ఇబ్బంది పడితే తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగు పురేందర్,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కోడేరు మండల కేంద్రంలోనీ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం కొల్లాపూర్ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపుల మల్లయ్య, గోపాల్ రావు, పోడేండ్ల సురేష్ యాదవ్, చామంతి రాజు, ఆదిరాజు, ఆది సోమనాథ్, ఆది కిరణ్, మిద్దె నాగరాజు, అంకిరావుపల్లి రాముడు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# ఖమ్మంకు సీఎం కప్ ఉమ్మడి బాల్ బ్యాట్మెంటన్ వరంగల్ నుంచి సెలెక్ట్



**అక్షిత కాశిబుగ్గ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సీఎం కప్ కు ఉమ్మడి బాల్ బ్యాడ్మింటన్ వరంగల్ జిల్లా టీమును సెలెక్ట్ చేయడం జరిగింది . డి వై ఎస్ ఓ ముఖ్యఅతిథిగా వచ్చేసి బాల బాలికలు ఎంపిక ను వారి ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది .ఈ టీంలను ఇన్చార్జిగాలుగా వారి ఆధ్వర్యంలోనే పిఈటి ని నామినేట్ చేశారు. పిఈటిలు హేమలత , శ్రీకాంత్ , మానస , ముగ్గురు ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ కు ఇన్చార్జిగా డివైఎస్ఓ నామినేట్ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కళ్లెపు సురేందర్ అసిస్టెంట్ ఇంజనీర్ రిటైర్డ్ బి డి ఎల్, జాయింట్ సెక్రటరీ కొడారి రవి తెలంగాణ ఉద్యమ నాయకులు , రాం పెల్లి శ్రీనివాస్ కాశిబుగ్గ బాల్ బ్యాట్మెంటన్ ఉపాధ్యాక్షులు తదితరులు పాల్గొన్నారు. 21 నుంచి 24 వరకు ఖమ్మంలో జరగబోయే స్టేట్ మీట్ కు వరంగల్ నుండి సెలెక్ట్ చేయబడింది.

# కిన్నెర మొగులయ్యకు ఉపాధ్యాయ బృందం సన్మానం




**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దర్శనం మొగులయ్య నాగర్‌కర్నూలు జిల్లా లింగాల మండలం, అవుసలికుంట గ్రామంలో జన్మించాడు.ఆయన హైదరాబాద్‌లోని సింగరేణి కాలనీ మురికివాడలో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు,ఆయనకు కూతురు రాములమ్మ, కుమారుడు మహేందర్ ఉన్నారు. మొగులయ్య భార్య శంకరమ్మ అనారోగ్యంతో మంచాన పడితే ఆసుపత్రిలో వైద్యం చేయించే స్థోమత లేక పరిస్థితి విషమించి ఆమె మరణించింది.

దర్శనం మొగులయ్య 12 మెట్ల కిన్నెర వాయిస్తూ పండుగల సాయన్న,పానుగంటి మీరాసాహెబ్, ఎండబెట్ల ఫకీరయ్య గౌడ్, బండోళ్ల కురుమన్న, వట్టెం రంగనాయకమ్మ,వనపర్తి రాజుల కథలు వంటి తెలంగాణ వారి వీరగాథలు తన వాద్యంతో వినసొంపైన హావభావ సహితంగా వినిపిస్తాడు.వెదురు, గుండ్రటి సొరకాయలు, తేనె, మైనం, తీగలు, ఎద్దుకొమ్ములు, అద్దాలతో ఈ కిన్నెర వాద్యాన్ని తయారు చేస్తాడు. దర్శనం మొగులయ్య ఈ కళను చూసిన తెలుగు యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ దాసరి రంగ 12 మెట్ల కిన్నెర కళ గురించి పేపర్ల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసి, అనేక చోట ప్రదర్శనలు ఇప్పించాడు.8వ తరగతి సోషల్ బుక్ లో లెస్సన్ ఉంది.కావున విద్యార్థులకు వివిధ రకాల పరిచయం, పాటలు పాడుతూ చేయడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కలిసి కిన్నెర మొగులయ్య కు సన్మానం చేయడం జరిగింది.

# అంకిరావుపల్లిలో మంత్రి విస్తృత పర్యటన

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గ్రామంలోని పలు వార్డులను పరిశీలించి, స్థానికులతో ముఖాముఖి చర్చించారు. గ్రామస్థాయిలో విద్య, వైద్యం, విద్యుత్ సరఫరా,



వ్యవసాయం, ఆర్టీసీ బస్సుల సౌకర్యం వంటి మౌలిక వసతులపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా 'ఇందిరమ్మ ఇళ్ల' నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఇందిరమ్మ చీరలను' పంపిణీ చేశారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘుపతిరావు, నాగరాజు, వెంకటస్వామి, రాజశేఖర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి

## కేఎల్ఆర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు ప్రత్యేక పూజలు





**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణ పరిధిలోని కేఎల్ఆర్ లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు నూతనంగా ఎన్నుకోబడిన చైర్ పర్సన్ ని శుభాకాంక్షలు తెలిపేందుకు దేవాలయానికి ఆహ్వానించినట్టు కాలనీ వాసులు తెలిపారు పూజల అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి అదేవిధంగా వార్డు కౌన్సిలర్స్ మామిడి రామారావు చీమ నరేష్ లను శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారాలతో పూర్తి చేస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగు బండి శ్రీనివాసరావు గౌరవ సలహాదారులు శ్రీనుబాబు నెమ్మాది దేవమని టి పి ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధనమూర్తి కేఎల్ఆర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి నేత పార్నంది నాగులు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు , మహాత్మా గాంధీ జాతీయ అవార్డు గ్రహీత బిజెపి పార్టీ నాయకులు పి. నాగులు జన్మదిన వేడుకలు మియాపూర్ న్యూ కాలనీ లోనీ ఆయన నివాసంలో పుర ప్రముఖులు,అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు వారిని కలిసి శాలువాలతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఎ. లక్ష్మణ్ ,మాణిక్ రావు రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ రాచమల్ల నాగేష్ గౌడ్, కాంగ్రెస్ నేత మోహన్ ముదిరాజ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులుకిరణ్ యాదవ్, బిజేపీ నేతలు మహేష్ యాదవ్, పట్టాభిరామ్, గుండె గణేష్ ముదిరాజ్, అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ రామ ప్రభు లు ఈ కార్యక్రమంలో భాగంగా పి. నాగులు కు పూలగుచ్ఛాలు అందించి, శాలువాలతో సన్మానించారు. అలాగే బిజెపి యువజన విభాగం సభ్యులు భారీ పూదీనామాల తో వారిని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సన్మానించిన యువ నాయకులు మన్యం యాదవ్, శివ, జ్ఞాని, మొహంతి, కిట్టు , అఖిల్, సత్తి, నవీన్ , జొంటి, భరత్, లకణ్ కుమార్, రాకేష్ కుమార్, చోటా రామ్ బావారి శ్రీ రాముని ప్రతిమను బహుకరించారు. ఈ శుభ సందర్భం ను పురస్కరించుకొని పటాన్ చెరు పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ, టి ఆర్ పి ఎస్ జాయింట్ సెక్రటరీ వై. వెంకట రమణ ని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.దివ్యాంగులకు దుస్తుల పంపిణీ అర్హులైన దివ్యాంగులకు దుస్తుల ను అందజేశారు.అన్నదానం పేద ప్రజల ఆకలి తీర్చడానికి అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

# గ్రామీణ బాలికల సాధికారతకు కేజీబీవీలు బలమైన వేదికలు

### నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్




**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** గ్రామీణ బాలికలకు సమాన విద్యా అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ దృఢ సంకల్పానికి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు) బలమైన వేదికలుగా నిలుస్తున్నాయని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ పేర్కొన్నారు. బాలికల సాధికారత, నాణ్యమైన విద్య మరియు ఉన్నత లక్ష్యాల సాధనలో కేజీబీవీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు.

శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఐడీఓసీ ప్రధాన సమావేశ మందిరంలో ల్యూమినస్ లీగ్ ఆఫ్ కేజీబీవీలు , ప్రేరణ కార్యక్రమం, ఎస్సెస్సీ ఒ ఇంటర్ విద్యార్థుల సన్మానోత్సవం, పూర్వ విద్యార్థులు మరియు ఉత్తమ ఉద్యోగుల సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ పి. అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... , విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. నిరంతర శ్రమ, పట్టుదల, సమయపాలనతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. విద్యార్థి దశలో అలవర్చుకున్న మంచి అలవాట్లు భవిష్యత్తులో గొప్ప విజయాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, గురువుల ఆశలను నెరవేర్చేలా చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ మాట్లాడుతూ.......... జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇంటర్ మరియు పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఫలితాల సాధన దిశగా జిల్లా విద్యాశాఖ చర్యలు చేపడుతోందని, రానున్న ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాను ఆరో స్థానంలో నిలపాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

కేజీబీవీల్లో చదివిన పూర్వ విద్యార్థినులు ఎంబీబీఎస్ సహా ఉన్నత విద్యను అభ్యసించి, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో ప్రతిష్ఠాత్మక స్థానాలు పొందుతున్నారని తెలిపారు. కేజీబీవీలు బాలికలకు రక్షణ, ఆరోగ్యం, నాణ్యమైన విద్యా సదుపాయాలు, పోషకాహారం అందిస్తూ సమగ్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.

కేజీబీవీల పర్యవేక్షణ అధికారిణి శోభారాణి మాట్లాడుతూ జిల్లాలోని 20 కేజీబీవీల్లో విద్యార్థినులకు అందిస్తున్న విద్యా, వసతి, సహ పాఠ్య కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. పూర్వ విద్యార్థినుల విజయాలు ప్రస్తుత విద్యార్థినులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని తెలిపారు.

కేజీబీవీల్లో విధులు నిర్వహించే ఉద్యోగస్తులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న వివిధ స్థాయి ఉద్యోగులను అదనపు కలెక్టర్ ప్రశంసా పత్రాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థుల విజయగాథలు మరియు సిబ్బంది ప్రతిభ కేజీబీవీ విద్యార్థుల అభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సమగ్ర శిక్ష అభియాన్ ఫైనాన్స్ అధికారి మధుసూదన్ రెడ్డి, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, త్యాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, నూరుద్దీన్, శోభారాణి కిరణ్ కుమార్, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

### అర్ధరాత్రి వరకు కొనసాగిన మ్యాచులు

### ప్రీ క్వార్టర్ ఫైనల్ చేరిన నారాయణపేట జిల్లా మహిళల,పురుషుల జట్లు

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** గ్రామాల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి దేశానికి నైపుణ్యం గల క్రీడాకారులను అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న సీఎం కప్ రెండవ ఎడిషన్ లో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ డిగ్రీ కళాశాల మైదానంలో నిన్నటి నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి అర్ధరాత్రి వరకు మ్యాచ్ లు కొనసాగాయి.రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 66 టీంలు సుమారు 1200మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొంటున్నారు.నారాయణపేట జిల్లాలో మొదటిసారిగా మక్తల్ పట్టణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈపోటీలు విజయవంతం కోసం నారాయణపేట జిల్లా యువజన క్రీడ సమైక్య ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.



**ఆకట్టుకున్న నారాయణపేట జిల్లా మహిళ,పురుషుల టీంలు**

నారాయణపేట జిల్లా మహిళల మరియు పురుషుల జట్లు ఆడిన మ్యాచ్ లను అద్భుతంగా ఆడి అన్ని ఆటలో ప్రత్యర్థ టీంలను ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాయి.

ఉత్కంఠభరితంగా జరుగుతున్న పోటీలను తిలకించేందుకు క్రీడాభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఆటగాళ్లను ప్రోత్సహించారు.మ్యాచ్ లను తిలకించడానికి వచ్చిన అభిమానుల కోసం గ్రౌండ్ లో ప్రత్యేక ఏర్పాట్లను జిల్లా యూవజన క్రీడ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి వెంకటేష్ శెట్టి,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి,జిల్లాలోని పిడి లు నర్సిములు,రత్నయ్య,బాలరాజ్ గౌడ్,వెంకటప్ప,రామకృష్ణ రెడ్డి,అనంత సేన,ఊసు రవి,శ్రీధర్ గౌడ్, సాయినాథ్, మౌలాలి, రాజేశ్వరి, పరంజ్యోతి,రాజశేఖర్, నర్సింహారెడ్డి, విష్ణువర్ధన్, ఈశ్వర్,నరేష్,రూప,స్వరూప,రేణుక,పర్వీన్ బేగం మిగితా పిఈటి లు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

### వివిధ శాఖల అధికారులతో వేబేక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** సూర్యాపేట జిల్లాలో నిర్మించ తలపెట్టిన వివిధ ప్రాజెక్టులకు కావలసిన భూ సేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తాసిల్దార్లు,ఆర్ అండ్ బి, ఇరిగేషన్,టీజీ ఐఐసి,రైల్వే శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అధికారులతో భూ సేకరణ పనులపై వేబేక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టులు,రైల్వే ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులతో పాటు వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ,పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులు త్వరితగతిన నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు,సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్, సూపరింటెండెంట్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కుంటాల మండలంలో వార్డు సభ్యుల శిక్షణ విజయవంతం

### 19 అంశాలపై ఐదు రోజుల సమగ్ర అవగాహన

### 134 మందిలో 132 మంది హాజరులి







**నిర్మల్ జిల్లా అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా కుంటాల మండలంలో కొత్తగా ఎన్నికైన వార్డు సభ్యులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు కొనసాగిన ఈ శిక్షణలో మొత్తం 134 మంది వార్డు సభ్యుల్లో 132 మంది హాజరై పాల్గొన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమం రైతు వేదిక లో నిర్వహించబడింది. శిక్షణ పూర్తిచేసిన సభ్యులకు జిల్లా పంచాయతీ అధికారి (ఇూా) శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ధృవపత్రాలు అందజేశారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పరిపాలన దిశగా ప్రజాప్రతినిధులు చురుకుగా పనిచేయాలని ఆయన సూచించారు. మొత్తం 19 ముఖ్య అంశాలపై శిక్షణ అందించారు. వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, పంచాయతీ రాజ్ చట్టం, లేఅవుట్లు--బిల్డింగ్ అనుమతులు, ఆదర్శ గ్రామం, గ్రామపంచాయతీ సమావేశాల నిర్వహణ, ఆడిట్ విధానాలు, నాయకత్వ లక్షణాలు, స్థాయి సంఘాల సమన్వయం, ఘన--ద్రవ వ్యర్థాల నిర్వహణ, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక వివిధ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై నిపుణులు వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. శిక్షకులుగా సతీష్, శ్రీహరి, గోపీనాథ్, రాజన్నలు సేవలందించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వనజ, మండల పంచాయతీ అధికారి రహీం, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.శిక్షణ ద్వారా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని అధికారులు ఆకాంక్షించారు.

## విద్యుత్ సమస్య లేకుండా పరిష్కరిస్తాం

**కౌన్సిలర్ కాటమోని లహరి వేణుగోపాల్**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో విద్యుత్తు అంతరాయం లేకుండా కృషి చేస్తానని కౌన్సిలర్ కాటమోని వేణుగోపాల్ గౌడ్ అన్నారు. విద్యుత్ వైర్లు చెట్లకు తగిలి విద్యుత్తు త్రి పేస్ రావడంలేదని కాలనీవాసులు కౌన్సిలర్ కు తెలియజేయడంతో వారు స్పందించి పనులను చేయించడం జరిగింది.రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, చైర్మన్, వైస్ చైర్మన్ లకు 19 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కాటమోని లహరి వేణుగోపాల్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, రమేష్ ముదిరాజ్, మధు, ప్రవీణ్ కుమార్ గౌడ్, దివాకర్ సింగ్, మహమూద్, ప్రవీణ్, వెంకటరమణ చారి తదితరులు పాల్గొన్నారు.

## కుంటాలలో సంక్షేమం అభివృద్ధి వేగం

**కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**సూర్యాపూర్, దౌనెల్లికి బీఎస్ఎన్ఎల్ టవర్ మంజూరు**



**నిర్మల్ జిల్లా అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలవుతున్నాయని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 37 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం తమ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.

మండలంలోని సాంకేతిక సమస్యలపై కూడా స్పందించిన ఎమ్మెల్యే, సూర్యాపూర్ మరియు దౌనెల్లి గ్రామాల్లో నెలకొన్న నెట్‌వర్క్ సమస్యలను పరిష్కరించేందుకు దీర్ఘకాలిక చర్యల్లో భాగంగా బీఎస్ఎన్ఎల్ టవర్ మంజూరు పత్రాన్ని గ్రామ ప్రజాప్రతినిధులకు అందజేశారు. టవర్ ఏర్పాటు ద్వారా గ్రామాల ప్రజలకు మెరుగైన మొబైల్, ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

అదేవిధంగా మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, ఇతర ప్రజా సమస్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకొని తక్షణ పరిష్కారం దిశగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఎరువుల బుకింగ్ యాప్ ఎత్తివేయాలి



**రైతులకు సరిపడా యూరియా అందించాలి**

**మున్సిపల్ ఎన్నికల్లో ధన బలం ప్రలోభాలతో గెలిచారు**

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని, యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ పొలాలు పొట్టదశలో ఉన్నాయని ఈ సమయంలో వ్యవసాయానికి యూరియా ఎంతో అవసరం అన్నారు. యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, చాలామంది అవగాహన లేని రైతులు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థితులు ఉన్నారని ఆయన అన్నారు. యాప్ ద్వారా యూరియా కోసం సబ్మిట్ టచ్ చేయగానే యూరియా స్టాక్ లేనట్లు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన వివరించారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు యూరియా కొనుగోలు కోసం యాప్ ప్రక్రియను ప్రవేశపెట్టారో వెంటనే ఎత్తివేయాలన్నారు. రైతులకు కావలసినంత యూరియాను అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి రైతులకు యూరియా కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభాలతో ధనబలంతో గెలిచారని మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి విమర్శించారు. నైతిక విలువలు లేవని తప్పుడు పద్ధతులతో వ్యాపార దృక్పథంతో ఉన్న వారిని ప్రజలు గెలిపించారని ఆయన అన్నారు. ధన బలంతో గెలిచినవారు రాబోయే రోజులలో అందుబాటులో ఉండరని వార్డులలో ఎలాంటి సమస్యలు పరిష్కరించరని ఆయన అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తప్పవన్నారు. డబ్బు పెట్టి గెలిచినవారు స్వప్రయోజనాల కోసం ఆలోచిస్తారే తప్ప ప్రజల గురించి ఆలోచించరన్నారు. నిరంతరం అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసే వారిని గెలిపించాలని, రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో సేవ చేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, పాండు, సిపిఎం అనుబంధ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ పట్టణ కార్యదర్శి జగదీష్ చంద్ర, సిపిఎం వేములపల్లి మండల కార్యదర్శి శశిధర్ రెడ్డి, రామ్మూర్తిలు ఉన్నారు.

# మోతాదుకు మించి యూరియా వాడొద్దు

**యూరియా వాడకంపై అపోహలు వీడాలి**

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** యూరియా వాడకంపై రైతులు అపోహలు వీడి అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ యూరియాను అధికంగా వాడితే అధిక దిగుబడి వస్తుందనే అపోహ చాలా మంది రైతుల్లో ఉందన్నారు. వాస్తవానికి ఇది నిజం కాదని, అపోహ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. మోతాదుకు మించి యూరియాను మోతాదుకు మించి వాడటం వల్ల మొక్కలు బలహీనంగా మారడమే కాకుండా నాణ్యత కూడా తగ్గుతుందన్నారు. అధిక యూరియా వాడటం వల్ల పంటపైనే కాకుండా ప్రజారోగ్యంపైన కూడా తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. యూరియా వాడకంపై రైతులను చైతన్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యామ్నాయ సేంద్రీయ ఎరువుల వాడకంపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయశాఖ సన్నద్ధం కావాలన్నారు. యూరియా సమస్య జిల్లాకో, నియోజకవర్గానికో పరిమితం కాదని, ఇది దేశవ్యాప్త సమస్యగా మారిందన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు యూరియాకు కృత్రిక కొరత సృష్టిస్తున్నారని, అలాంటి వారిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అప్లయ్ చేసుకోవడమే తప్ప రిప్లయ్ వచ్చేది కాదని కవ్వంపల్లి ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇంటికి నోచుకోలేని నిరుపేదలు కాంగ్రెస్ పాలనలో సొంతింట కలను సాకారం చేసుకుంటున్నారన్నారు. మానకొండూర్ మండలం తొలి విడతగా ఇందిరమ్మ ఇంటి పథకం కింద 850 ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 90 శాతం మేరకు నిర్మాణాలు జరిగాయని, రానున్న కొద్ది రోజుల్లో వాటిని పూర్తి చేసి గృహ ప్రవేశాలకు ఇందిరమ్మ ఇళ్లు సిద్ధం కానున్నాయన్నారు. మానకొండూర్ మండలానికి 23వ విడత కింద 90 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 23,95,500 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని ఇప్పుడు చెక్కుల రూపేణా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీవీ వరలక్ష్మి, ఇంచార్జీ తహసీల్దార్ నరేందర్, ఎంపీవో సతీష్ రావు, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, లక్ష్మీపూర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మద్దికుంట సర్పంచులు ఎద్ల సత్యనారాయణ, బుర్ర శ్రీధర్ గౌడ్, పార్టీ నాయకులు మడుపు ప్రేమ్ కుమార్, తాళ్ల నరేష్, కొండ్ర సురేష్, కొత్తకొండ శంకర్, రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య, గోపు శ్రీనివాస్ రెడ్డి, తోట శ్రీనివాస్, గొల్లెన కొమురయ్య, కనకం సంపత్, కనకం కుమార్,నాగిశెట్టి రాజయ్య, గుజ్జ ప్రభాకర్, ఎన్.బాబురావు, కె.చిరంజీవి, దూలం దేవేంద్ర, మంద రమాదేవి, ముక్కిస సతీష్ కుమార్, రామకృష్ణ, మహేందర్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# శాంతి మార్గం ప్రబోధకుడు సేవాలాల్

**మంత్రి కొండా సురేఖ**

**బంజారా మహిళతో కలిసి నృత్యం చేసిన మంత్రి**

**బంజారాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సహకారం అందిస్తా**

**విగ్రహ దొంగలను అరెస్టు చేయాలని ఏఎస్పీని ఆదేశించిన మంత్రి**

**బంజారా కమ్యూనిటీ హాల్‌కు నిధులు**

**పీడీత ప్రజల ఆశాజ్యోతి సేవాలాల్ మహారాజ్**



**కాశీబుగ్గ, అక్షిత న్యూస్ :** పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ కొనియాడారు.

సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ పరిధి 19 వ డివిజన్ కాశీబుగ్గ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి పాల్గొని బంజారాలతో కలిసి నృత్యాలు చేసి సంత్ సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి డోలు వాయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం డి టి డి ఓ నారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం గురువు సంత్ సేవాలాల్ అని ఆయనను జగదాంబ మాత అంశంగా బంజారాలు భావిస్తారని తన జీవితాన్ని సమాజ సేవ కోసం అంకితం చేశారని ఆయన చేసిన సామాజిక సేవలు సంస్కరణలు అనేకం అని సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువే కాదని బంజారాల జాతిని చైతన్యం చేసిన గొప్ప మహనీయుడని ఆ కాలంలో ఉన్న మూఢనమ్మకాలను జంతు బలులను తీవ్రంగా వ్యతిరేకించారని జీవ హింస మహా పాపం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యపానం ధూమపానం మనిషితో పాటుగా కుటుంబాలను నాశనం చేస్తాయని వాటిని విడనాడాలని సేవాలాల్ సూచించారని వందల సంవత్సరాల క్రితమే మహిళలకు సమాన గౌరవం ఇవ్వాలని వారిని గౌరవించాలని ప్రబోధించిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని ఆయుర్వేదం పట్ల అవగాహన ఉండడం వల్ల ప్రకృతి వైద్యం తో అనేక మందిని రోగాల నుండి విముక్తి కలిగించారని అన్నారు.

సత్యం, అహింస, మానవత్వం, సమానత్వానికి ఉన్నతమైన నైతిక విలువల సందేశాన్ని వ్యాప్తి చేయడం ద్వారా సమాజంలో నూతన చైతన్యాన్ని నింపారని, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవితం దేశ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడు చూపిన శాంతి మార్గాన్ని, ఆయన బోధించిన జీవన విలువలను మనసారా స్మరించుకుందామని మాంత్రి పిలుపునిచ్చారు.

నగరంలో బంజారాల కోసం సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణం తో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు ఇందుకోసం జిల్లా కలెక్టర్, మేయర్ లతో చర్చించి ఏర్పాటు కు సహకరిస్తామని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ క్రమం లో అక్కడే సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని, బంజారాలకు గిరిజనులకు రెండు పడకల గదుల ఇళ్ళను అందజేయడానికి బంజారా ప్రతినిధులు రాతపూర్వకంగా వినతి పత్రం అందజేస్తే పరిశీలిస్తామని, గతం లో ఖమ్మం రోడ్డు ప్రాతం లో దొంగిలించబడ్డ విగ్రహం కు సంబంధించి అట్టి చర్యకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని ఏ సి పి ను ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అని,సంత్ సేవాలాల్ కేవలం బంజారాలకే కాకుండా అన్ని వర్గాల ప్రజల కోసం సేవలు అందించారు సంపద కంటే సంస్కారం ముఖ్యమని , అధికారం కంటే ఆదర్శం ప్రధానమని సూచించారని మేయర్ అన్నారు. ఈ సందర్భంగా బంజారా ప్రతినిధులు మంత్రి, మేయర్ అధికారులు కార్పొరేటర్ లు మీడియా ప్రతినిధులను బంజారాల సంప్రదాయ తలపాగాలను ధరింపజేసి శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమం లో జయంతి నిర్వహణ కమిటీ చైర్మన్ భూక్య మోతిలాల్ నాయక్ కార్పొరేటర్ లు ఓని స్వర్ణలత భాస్కర్, బసవరాజు కుమారస్వామి, లక్కిరెడ్డి పూర్ణేందర్ రెడ్డి , గుండె కారి జగన్, యెలగం సత్యనారాయణ , ఆర్ డి ఓ సుమ ఏ సి పి శుభం, ట్రైనీ ఐ పి ఎస్ మనీషా,.గోర్ సిక్వాడి మీడియా వింగ్ అధ్యక్షులు బాలాజీ నాయక్, గోర్ సేనా అధ్యక్షులు ఫణి కుమార్, జవహర్ లాల్,తిరుపతి, వినేష్,లోక్ నాయక్, ఈర్య, విజయ్, మల్సూర్, సజ్జ న్, ఉదయ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో

# జాతీయ క్రికెటర్‌కు ఆర్థిక సహాయం

**యువ క్రీడాకారులకు అండగా నిలిచిన యశోద కేర్ హాస్పిటల్స్**

**సామాజిక బాధ్యతతో ప్రోత్సాహక నిధులు అందించిన డా.రవీందర్ లకావత్**



**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:** దామరగిద్ద మండలం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా దామరగిద్ద మండలంలో నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ స్థాయి క్రికెట్ ఆల్‌రౌండర్ రాకేష్ సబావత్ కి రూ.10,000 ఆర్థిక సహాయం హశోద కేర్ హాస్పటల్ అధ్వర్యంలో అందజేశారు.

దామరగిడ్డ మండలంలోని సుదాబండ తండాకు చెందిన రాకేష్ సబావత్ రాష్ట్ర,జాతీయ స్థాయిలో జరిగిన పలు క్రికెట్ పోటీలలో తన ప్రతిభను చాటుతూ మంచి గుర్తింపు పొందారు. ఇటీవల జరిగిన ఇండియా -- నేపాల్ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొని నారాయణపేట జిల్లా ఖ్యాతిని దేశస్థాయికి చేర్చారు.త్వరలో జరగనున్న ఇండియా – – శ్రీలంక అంతర్జాతీయ మ్యాచ్‌లో కూడా పాల్గొననున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఓల్డ్ గంజ్, నారాయణపేటలోని యోశోద కేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో డా.రవీందర్ లకావత్ (ఎం.డి.రేడియోడయాగ్నోసిస్) రూ.10,000 నగదు ప్రోత్సాహకాన్ని రాకేష్ సబావత్‌కు అందజేశారు.

యువ క్రీడాకారులను ప్రోత్సహించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని డా.రవీందర్ లకావత్ తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే ఇటువంటి ప్రోత్సాహం ఎంతో అవసరమని ఆయన అన్నారు.సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,క్రీడాభిమానులు, యువకులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాకేష్ సబావత్‌ను అభినందించారు.ఇటువంటి కార్యక్రమాలు యువతకు మరింత ఉత్సాహాన్ని నింపుతాయని వారు అభిప్రాయపడ్డారు.

## గ్రామ సమస్యల పైన సమావేశం

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి లింగయ్య**



**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** అమ్రాబాద్ మండల పరిధిలోని వటవర్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వద్యావత్ . బిచ్చాని అధ్యక్షతన గ్రామ సమస్యల పైన, చెంచుల సమస్యల పైన రివ్యూ సమావేశం నిర్వహించనైనది .ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా అమ్రాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి లింగయ్య పాల్గొని గ్రామంలో ఉన్న సమస్యలను ,చెంచు కాలనీలో నివసిస్తున్న చెంచు కుటుంబాల ఆర్థిక స్థితిగతుల గురించి.ఒక్కొక్కరు తమ సమస్యలను ఎంపీడీవో దృష్టికి తేవడం జరిగినది. ఎంపిడిఓ తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేటట్లు కృషి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్ చిగుర్ల .శివ , గ్రామ కార్యదర్శి రాంబాబు, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ అంజి లాల్ ,గ్రామ యువజన సంఘాల సభ్యులు, గ్రామ యువకులు శ్రీను నాయక్,చెంచు కాలనీ లో నివసిస్తున్న మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొని కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించనైనది.

## గాంధీ భవన్ ముట్టడికి వెళ్లకుండా బిజెపి నాయకుల ముందస్తుగా అరెస్టు



**అచంపేట అక్షిత ప్రతినిధి:** ఢిల్లీలో జరిగిన ఏఐ గ్లోబల్ సమ్మిట్‌ను భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. దేశ భద్రత, ఉద్యోగ భద్రత మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై దేశ-విదేశాల ప్రతినిధులు చర్చించారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారానికి నిరసనగా, శనివారం బీజేవైఎం రాష్ట్ర పిలుపుమేరకు గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమానికి సిద్ధమైన కార్యకర్తలను లింగాల పోలీసులు హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్. కనకయ్య. ముందస్తుగా అరెస్టు చేశారు.

అరెస్ట్ అయినా వారిలో బీజేవైఎం లింగాల మండల అధ్యక్షులు అతినారపు సాయి సాగర్ , బీజేవైఎం లింగాల మండలం జనరల్ సెక్రటరీ పీట్ల హేమంత్ , బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పసునూరి విష్ణు చారి ఉన్నారు

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) ప్రతిమా సింగ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ప్రతిమాసింగ్ ప్రసూతి సెలవులపై వెళ్ళడం జరిగినది. శుక్రవారం నాడు తిరిగి అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) బాధ్యతలు స్వీకరించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## కల్వకుర్తి సగర (ఉప్పర) సంఘం ఆధ్వర్యంలో..

**నూతన మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కు ఘన సన్మానం**



**కల్వకుర్తి అక్షిత న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో నూతన మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ను శనివారం రోజు కల్వకుర్తి సగర (ఉప్పర) సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు వారికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సగర సంఘం ప్రతినిధులు తమ సమాజానికి సంబంధించిన పలు సమస్యలను మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా స్మశాన వాటిక కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, అసంపూర్తిగా ఉన్న సగర సంఘం భవన నిర్మాణానికి అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

సంఘం సభ్యుల వినతులను శ్రద్ధగా ఆలకించిన చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. సగరుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని, సగరుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సగర సంఘం నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల ఉచిత శిక్షణ దరఖాస్తుల స్వీకరణ

**ఈ నెల 22 లోగా టీజీఎస్సీ స్టడీ సర్కిల్ లో పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి**

**ఎస్సీ బిసి ఎస్టీ అభ్యర్థులు అర్హులు**

**జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి**



**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :** టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ, కానిస్టేబుల్, ఎస్ఎస్ సి తదితర పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తు ఈ నెల 22 లోగా చేసుకోవాలని జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి, టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ లు తెలిపారు. పోటీ పరీక్షలకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో ంర్బుఎఎఅతీఎశ్రీవ.ఎశీ.అఅ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1 న స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. మెరిట్ ఆధారంగా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నం 9182220112 లో సంప్రదించాలని కోరారు.

# యజ్ఞజా స్కూల్లో ఘనంగా సైన్స్ అండ్ ఆర్ట్ ఎగ్జిబిషన్

**ప్రారంభించిన ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు పి ఓ బి. రాహుల్....**

**సందడి చేసిన భైరవం ఫేమ్ సీని దర్శకులు విజయ్ కనకమేడల...**





**భద్రాచలం, (అక్షిత న్యూస్ ):** భద్రాచలంలో రాజపేట లోని యజ్ఞజా మోడల్ స్కూల్లో యజ్ఞజా ఆ జాజ్వల స్కూల్ల ఆధ్వర్యంలో సైన్స్ అండ్ ఆర్ట్స్ ఎగ్జిబిషన్ ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తో కలసి ప్రారంభించారు.

పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన సైన్సు నమూనా పరికరాలను కళల రూపాలను తిలకించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి ప్రతిభను ప్రశంసించివారిని అభినందించారు. ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు, హెచ్డి ప్రాజెక్ట్ అధికారి బి, రాహుల్ ప్రసంగించారు..

విద్యార్థులు తార్కికమైన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, అన్నారు. శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన సైన్స్ ఆవిష్కరణల గురించి తెలుసుకొని వాటికి స్ఫూర్తి పొంది ఏజెన్సీలో విద్యార్థులు అందరూ ప్రజ్ఞతో ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ స్కూల్ లో ప్రాథమిక స్థాయి విద్యార్థులు కూడా సైన్స్ నమూనా పరికరాలను తయారు చేసి ప్రదర్శించటమే కాకుండా వివరించడం అబ్బురుపరిచ్చిందని అభినందించారు.

సైన్సు తోటి పాటు ఇతర సబ్జెక్టులకు సంబంధించి కూడా పిల్లల్లో అవగాహన కలిగించి వాటికి సంబందించి కూడా ప్రదర్శన్లు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సోషల్ సబ్జెక్టుకి ప్రత్యేక శ్రద్ధ వహించాలని భవిష్యత్తులో విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

యజ్ఞజా పాఠశాల కరస్పాండెంట్ ఉషారాణి సభాధ్యక్షత వహించారు.

కార్యక్రమంలో ప్రఖ్యాత సినీ దర్శకులు ఉగ్రం, నాంది, భైరవం సినిమాల ఫేమ్ విజయ్ కనకమెడల హాజరై సందడి చేశారు. తను కూడా పల్లెటూర్లో విద్యను అభ్యసించి ఈ స్థితికి వచ్చామని, పిల్లలందరూ కూడా కష్టపడి తల్లిదండ్రులు చెప్పిన మాట విని ఉన్నత స్థితికి ఎదగాలని వారు సందేశం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్,భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పంచాక్షరయ్య, వల్లూరిపల్లి వంశీకృష్ణ , బిక్కసాని శ్రీనివాస్, ఆదివాసి జాతీయ నాయకులు మడివి నెహ్రూ, వెంకట్ రెడ్డి,

వార్డ్ మెంబర్ అనసూయ , వార్డ్ మెంబర్ రాజు, గోల్ల భూపతిరావు చిట్టే లలిత తిరుమల రావు, అతిథులుగా పాల్గొని పిల్లల ప్రతిభను ప్రశాంశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దసంఖ్యలోపాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణానికి ఉచిత బస్సు సౌకర్యం

**షీ-షట్లర్ బస్సును ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**






**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి:** జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన షీ-షట్లర్ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా పాశమైలారం పరిశ్రమలలో విధులు నిర్వహిస్తున్న మహిళల భద్రత, సురక్షిత ప్రయాణానికి సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ కట్టుబడి ఉందని తెలిపారు. ఎస్.ఎస్.ఎస్.సి ఆధ్వర్యంలో న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో నూతన షీ-షట్లర్ బస్సును ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రజల, పరిశ్రమల భద్రత, ట్రాఫిక్ సమస్యల నియంత్రణ, మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంస్థ పోలీసు శాఖ, కంపెనీల అనుసంధానంతో పనిచేస్తోందన్నారు. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రత్యేక బస్సు సౌకర్యం అవసరమని భావించి షీ-షట్లర్ ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ బస్సు ఇస్నాపూర్ నుండి ఇంద్రకరణ్ రూట్‌లో రోజుకు ఉదయం నుండి సాయంత్రం నడుస్తుందని తెలిపారు. ఆ మార్గంలో ప్రయాణించే మహిళలు, పాఠశాల విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ బస్సు జీపీఎస్‌కు అనుసంధానమై ఉండటంతో బస్సు ప్రస్తుత స్థానం, సమయ వివరాలను సులభంగా తెలుసుకోవడానికి సులువుగా ఉంటుంది అన్నారు. మహిళలు తప్పనిసరిగా టి- సేఫ్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, మీ ప్రయాణ వివరాలను ఈ యాప్ లో అప్లోడ్ చేయడం ద్వారా మీ ప్రయాణాన్ని పోలీసులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది అన్నారు. ఏదైనా ఆపద సమయంలో డైల్ 100 చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఎస్.సి జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ రమణారెడ్డి, ఇతర ఎస్.ఎస్.ఎస్.సి మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ఐలా పాశమైలారం కమిటీ సభ్యులు, న్యూల్యాండ్ కంపెనీ సెక్రటరీ శారద, హెచ్.ఆర్ అండ్ ఐ ఆర్ డి.వి.రెడ్డి, హెచ్.ఆర్ డి.జి.యం. సూర్య భగవాన్, న్యూల్యాండ్ ఫౌండేషన్ సి.ఎస్.ఆర్ యాదగిరి, అడ్మిన్ నవీన్, రఘునాథ్, ప్లాంట్ హెడ్ మహేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జాతీయ రహదారిపై బీజేపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నిరసన

**కామారెడ్డి ఎమ్మెల్యే ను పరమార్శించేందుకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు**

**రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి క్యాంపు కార్యాలయంపై చేసిన దాడిని ఖండిస్తూ పరమార్శించేందుకు వెళ్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లను మేడ్చల్ లో పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే కు మద్దతుగా మేడ్చల్ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలుపడంతో ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని అదుపులోకి తీసుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులు తమ సహచరులను పరామర్శించడం సహజమైనని, అది రాజ్యాంగబద్ధమైన హక్కు. అని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పరామర్శించడానికి వెళ్తున్న తమను అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలను, ఎంపీలను పరమార్శించేందుకు వెల్తున్న తమపై పెడుతున్న దృష్టి, ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరుగుతున్న పరిణామాలపై మాత్రం తగిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులుపారదర్శకంగా స్పందించి, సముచిత చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.